చైల్డ్ పోర్న్ చూసినా ...సెర్చ్ చేసినా జైలుకే : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ఎవరైనా ఇంటర్‌నేట్‌లో గాని సోషల్ మీడియాలో పిల్లల అశ్లీల (చైల్డ్ పోర్న్) వీడియోలు,ఫోటోలు,ఇతర అభ్యంతరకర కంటెంట్ చూసే అలవాటు ఉన్నా,ఎవరూ చూడటం లేదులే అని దొంగచాటుగా చైల్డ్‌పోర్న్ వీడియోలు చూసిన,చిన్న పిల్లల అసభ్యకరమైన ఫోటో లో సెల్‌ఫోన్ లలో ఉన్నా,చిన్న పిల్లలను అసభ్యకరంగా ఫోటోలు తీసిన,పదే పదే చైల్డ్ అబ్యూజ్ కంటెం ట్‌ను సెర్చ్ చేసిన,వారు జైలుకెళ్లడం ఖాయం అని జిల్లా ఎస్పీ తెలిపారు.ఇలాంటి చెడు అలవాట్లు ఉన్నవారు ఎవరైన ఇకనైనా ఆ వక్రబుద్ధిని మార్చుకోకపోతే,చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.తెలంగాణ పోలీసులు చైల్డ్ పోర్నోగ్రఫీని దొంగతనంగా చూస్తున్న వారిని గుర్తించి వారిపైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని బాలల లైంగిక వేధింపు అంశాలను వీడియోలను ఫోటోలను సర్క్యులేట్ చేసిన ఇంటర్‌నేట్‌లో సర్చ్ చేసిన వారిపై నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో (ఎన్సీఆర్బి) నిఘా పెట్టడం జరుగుతుందని ఇది వరకే ఎన్‌సిఆర్‌బి వారి నుండి వచ్చిన ఫిర్యాదుపైన పిల్లల అశ్లీల వీడియోలు,ఫొటోలు ఇతర అభ్యంతరకర కంటెంట్ చూసిన వారిపైన కేసు నమోదు చేసి వారిని కోర్టుకు పంపడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.చిన్నపిల్లల అసభ్య ఫోటోలు తీసున్నారని అనుమానం వచ్చిన వెంటనే తమ పరిధిలోని పోలీస్ అధికారులకు గాని డైల్ 100కు తెలియ జేయాలని వారి చిరునామాను గోప్యంగా ఉంచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

మైసిగండి ఆలయంలో ప్రత్యేక పూజలు

కడ్తాల్,ఏప్రిల్ 12 ప్రభాతవార్త : మండలంలోని బుధవారం మైసిగండి మైసమ్మ అమ్మవారిని స్పెషల్ ఇంటలిజన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు దర్శించుకున్నారు. కందుకూరు సిఐ కృష్ణంరాజు,ఎస్సై హరిశంకర్‌గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శాలువా, పూలమాలలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మాదారం యాదగిరి, చంద్రయ్య,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మైసిగండి అమ్మవారిని దర్శించుకున్న స్పెషల్ ఇంటలిజన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు

నాయకుల చేరికతో బీఆర్ఎస్ మరింత పటిష్టం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

పార్టీలో చేరుతున్న సర్పంచు శ్రీశైలంకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

షాద్‌నగర్, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త) : కేశంపేట మండలంలో గతంలో తన పాటు కలిసి మెలిసిన నాయకులు మళ్లీ బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో పార్టీ మరింత పటిష్టమవుతుందని, రాబోయే రోజుల్లో గ్రామాలు మరింత అభివృద్ధి జరుగుతాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ అధ్యక్షతన బుధవారం షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామ సర్పంచి శ్రీశైలం, నాయకులు పెద్ద ఎత్తున షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అంజయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సర్పంచి శ్రీశైలంను, నాయకులను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో కేశంపేట ఎంపీపీగా పనిచేసిన సందర్భంగా తనతో పాటు కలిసి పనిచేసిన నాయకులు, నేటి యువకులు మళ్లీ తనతో పాటు కలిసి పని చేయడానికి పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాల్లో రాజకీయాలను పక్కన పెట్టి అందరూ కలిసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, అప్పుడే రాష్ట్రమైన, దేశమైన అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ నాయకులకు సూచించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న లేమామిడి గ్రామస్థులందరికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అభివృద్ధే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయమని, ప్రజల కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేవని, అందుకే నేడు ప్రతి రాష్ట్రంతో తెలంగాణ రాష్ట్ర పాలన కావాలని కోరుకుంటున్నాయని ఆయన అన్నారు. అందరి సహకారంతో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్దామని, ప్రజల కోసం పనిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పొరపాట్లు లేకుండా ఓటరు జాబితా రూపొందించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వివిధ జిల్లాల కలెక్టర్లు

ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ నిర్వహించిన విడియో కాన్ఫరేన్‌లో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరిష్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ నారాయణ రెడ్డి

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి ఓటరు జాబితా విషయంపై వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్ఓ లింగ్యానాయక్, కీసర ఆర్డీఓ రవి, తదితరులు

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో....

చేవెళ్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త : ఓటరు జాబితాలో తోలగించిన ఓటర్ల జాబితాను పరిశీలించి, ఓటర్ల వివరాలను ప్రకటించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. బుదవారం నగరంలోని ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి రవికిరణ్‌తో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరిష్‌తో ఓటర్ జాబితా, పిఎస్ఈ, ఎంట్రీ దృవీకణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరేన్స్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ అదేశాలను మొదటి విడత కింద 22 లక్షల ఓటర్ జాబితాను పరిలించి తోలగించామన్నారు. ఓట్ల వివరాలు అధికంగా ఉన్నందున మరొసారి పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారి ఓట్లు మరణించిన వారి ఓట్లు, డుప్లికెట్ ఓట్లు జాబితాల నుంచి తోలగించి పూర్తి సమాచారంను భద్రంగా ఉంచాలన్నారు. ఓటర్ జాబితాకుసంబందించిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులను సకాలంలో సమాదానం ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ ఐడి కార్డులలో పెఉట్టిన రోజు తేదిలు ఒకే విధంగా ఉన్నాయాలేవా? వివరాలను పరవిశీలించి సవరించాలన్నారు. వీడియో కాన్ఫరేన్స్‌లో జిల్లా కలెక్టర్ హరిష్ మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా జాబితా నుండి తప్పి పోకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, వివిధ కారణాల వల్ల ఓటర్ల జాబితా నుండి తోలగించి పేర్లను మరోమారు క్షుణ్ణంగా పరిశీలించి, పోలీంగ్ స్టేషన్ వారిగా బూత్ స్థాయిలో పరశీలించి అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించాస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డిఓ చంద్రకళ, షాద్‌నగర్ ఆర్డిఓ రాజేశ్వరి, చేవెళ్ల ఆర్డిఓ వేణుగోపాల్‌రావు, కుందుకూర్ ఆర్డిఓ సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో....

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ప్రతి గ్రామ పంచాయతీలో బూత్ స్థాయి అధికారులుగా ప్రభుత్వ ఉద్యోగులు ఉండేలా చర్యటు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి,రవి కిరణ్‌తో కలిసి ఓటర్ ఎపిక్ కార్డుల జారీ,బూత్ స్థాయి అధికారుల నియామకం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాటాడుతూ...ప్రతి పోలింగ్ బూత్‌లో తప్పనిసరిగా గ్రామ కార్యదర్శులను బిఎల్ఓగా నియమించాలని సూచించారు.ఓటరు జాబితా నుండి తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి పరిశీలించి ధ్రువీకరించుకోవాలని అలాగే 100 సంవత్సరాలు దాటిన వారి వివరాలను కూడా పరిశీలించుకొని చనిపోయిన వారిని ఓటర్ జాబితా నుండి తొలగించాలని సూచించారు డబుల్ ఎంట్రీ ఉన్న వాటిని క్షుణ్ణంగా పరిశీలించుకుని వారిపేర్లు తొలగించాలని అన్నారు.ఓటరు జాబితా నుండి పేరును తొలగించే ముందు క్షుణ్ణంగా పరిశీలించుకొని స్పష్టమైన కారణం తెలుపుతూ తొలగించాలని అన్నారు. ఇట్టి పనులనినన వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించేందుకు ప్రతివారం స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ,జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్,వికారాబాద్ ఆర్డిఓ విజయ కుమారి,జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్,అన్ని మండలాల తహసీలారులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో....

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12, ప్రభాతవార్త : ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బంధీగ రూపొందించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. ఓటరు జాబితాలో తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి దృవీకరించాలని ఆయన అధికారులకు సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్‌తో కలిసి జిల్లాల కలెక్టర్లతో ఓటర్ జాబితాలో పిఎస్ఈ ఎంట్రీ దృవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, బూత్‌లెవల్ అధికారుల నియామకం అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్ఓ లింగ్యానాయక్, కీసర ఆర్డీవో రవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ కార్యక్రమాన్ని పకడ్బంధీగ నిర్వహిస్తున్నామని వివరించారు. జాబితాలో ఒకే ఓటరు ఫోటోలు, వివరాలు రెండుమార్లు ప్రచురించిన వాటిని పరిశీలించి తొలిగిస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు డాక్యుమెంట్లు అన్ని ఉన్నాయో లేదో పరిశీలించి ఏ మాత్రం లోపాలకు తావులేకుండా అప్‌డేట్ చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగ ఓటర్ల తుది జాబితాను కూడ త్వరగా పూర్తి చేసేందుకు పకడ్బంధీగ ఉండేలా అధికారుల,సిబ్బందితో పనులు జరుగుతున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి తెలిపారు. దీనిలో ఆయనతో పాటు డిఆర్ఓ లింగ్యానాయక్, కీసర ఆర్డీఓ రవి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను ఆదరించినప్పుడే పార్టీకి మనుగడ

-బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తల మనోభావం
-ప్రజల కష్టాలు తీర్చిన మహానుబావుడు సిఎం కెసిఆర్
-కాంగ్రెస్, బిజెపి నాయకులను నమ్మితే మోసం చేసి నోట్లో మట్టికొట్టిపోతారు
-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

బిఆర్ఎస్ మేడ్చల్ మండల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

వృద్ధులకు తినిపిస్తున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, ఏప్రిల్ 12. ప్రభాతవార్త ః ఒక పార్టీ మనుగడ సాధించాలంటే అందరిని కలుపుకుని పోయినప్పుడే సాధ్యమవుతుందని, ఏక చాత్రాదిపత్యం చేస్తే భవిష్యత్తు ఉండదని బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. మేడ్చల్ మండల బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని కండ్లకోయలోని నిమ్మల గార్డెన్‌లో మండల పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్ అధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పని చేసిన ఉద్యమకారులను పట్టించుకుని భవిష్యత్‌లో ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. నాడు నిర్విరామంగా ఉద్యమంలో పని చేసిన వారిని ఆదరించి, ఆత్మీయతతో గుర్తింపునివ్వాలని కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసిన ఏకైన నేత ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఆయన చావునోట్లో తలపెట్టి సాధించిన రాష్ట్రాని నేడు బంగారు తెలంగాణగా మార్చారని అన్నారు. పాలకుడు బాగుంటేనే ప్రజలు బాగుంటారని, సీఎం కేసీఆర్ ప్రజలకు ఎలాంటి కష్టం ఉండకుండా అనేక సంక్షేమ పథకాలు ప్రవే శపెట్టారని తెలిపారు. సాగు నీరు, తాగు నీరు, 24 గంటల కరంట్, రైతు బందు, రైతు భీమా అందించడంతో పాటు ప్రతి గ్రామంలో వైకుంఠదామాలు, పల్లె ప్రకృతి వనాలు, హరితహారం, డంపింగ్ యార్డులు చేపట్టి పచ్చని పల్లెలను తయారు చేశారన్నారు. ఎన్నికలు వస్తున్నాయని ఇప్పుడు కాంగ్రెస్, బిజెపి నాయకులు ఒక అవకాశం ఇస్తే అన్ని ఇస్తం అంటు ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని అన్నారు. ఇరు పార్టీల దరిద్రులను నమ్ముకుంటే నోట్లో మట్టి కొట్టిపోతారని ఆరోపించారు. వారు ప్రజలకు చేసిందేమి లేదని, అదే విదంగా వారిని పమ్మేవారేవరు లేరన్నారు. ప్రధాని మోడి పేదలకు చేసిందేమి లేదు కాని అదానికి మాత్రం సంపదంతా కట్టబెట్టారని ఆరోపించాడు. ఇకపై బిఆర్ఎస్ దేశంలో సత్తా చాటి 2024లో కేంద్రంలో అధికారంలోకి ఖాయమని అన్నాడు. అనంతరం ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వాణిదేవీలు మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ప్రజలకు సేవ చేస్తున్న వారెవరో గుర్తించి వారిని ఆదరించాలని, అందరికి తెలుసు ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చే విదంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. రెండు వందలు ఉన్న పెన్షన్ లను రెండు వేలు చేసి అందిస్తున్నారని, రైతు బందు పథకం కింద ఎకరాకు సంవత్సరానికి రూ 10 వేలు ఇచ్చి ఆదుకుంటున్న ఘనత సీఎం కేసీఆర్‌దే నని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ నాయకులు మోసపూరిత మాటలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ప్రజలు వారిని నమ్మే స్థితిలో లేరని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ అందరు ఒక్కతాటిపై ఉండి వచ్చే ఎన్నికల్లో అధిష్టానం నిలబెట్టిన అభ్యర్థులను బారీ మెజార్టితో గెలుపించుకోవాలని కోరారు. జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఆత్మీయతో అందరం కలినందుకు సంతోషంగా ఉందని, సీఎం కేసీఆర్ చేపట్టిన పథకాలను అందరికి వివరించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అదే విదంగా బిఆర్ఎస్ మల్కాజ్‌గిరి ఇంచార్జ్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పథకాలు దేశంలో ఎక్కడా లేవని, ప్రజలకు అందిస్తున్న పథకాలను చూసి ఓర్వలేని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నాయకులకు మింగుడు పడటం లేని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబందు అధ్యక్షుడు నందారెడ్డి, ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ జడ్పిటిసి శైలజ, వైస్ ఎంపిపి వెంకటేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయనందరెడ్డి, సీనియర్ నాయకులు రాజమల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లికార్జున్ స్వామి, సింగిల్ విండో చైర్మన్‌లు సుధాకర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, రణదీప్‌రెడ్డి, సర్పంచ్‌లు నర్మదా గోపాలరెడ్డి, బాబు యాదవ్, గణేష్, మండల కోఆప్షన్ సభ్యురాలు రుక్సానా, ఉప సర్పంచ్ శివలక్ష్మి, రమాదేవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వృద్ధులకు అన్న తినిపించిన మంత్రి మల్లారెడ్డి ఆత్మీయ సమ్మేళనం అనంతరం భోజన సమయంలో వృద్ధ మహిళలకు, కార్యకర్తలకు మంత్రి మల్లారెడ్డి భోజనాన్ని తినిపించారు. వారితో ఆత్మీయంగా మాట్లాడి, అక్కడ ఉన్న చిన్నారులను ఎత్తుకుని మంత్రి లాలించడంతో కార్యకర్తలందరూ అవాక్కయ్యారు. మంత్రి హోదాలో ఉండి కూడ ఆప్యాయతతో పలకరించి భోజనాన్ని స్వయంగా తినిపించడం తాము మరిచిపోలేమని పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

భారత దేశ ఔనత్యాన్ని చాటిన మహానేత బిఆర్ అంబేద్కర్

-భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి
-విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పిలుపు

-అల్లావాడ గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సబితారెడ్డి, చేవెళ్ల ఎమెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

భారత దేశ ఔనత్యాన్ని ప్రపంచాలనికి చాటిన మహనేత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ప్రతి ఒక్కరు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు.బుదవారం చేవెళ్ల మండలం అల్లావాడ, న్యాలట గ్రామాల్లో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ దేశం మొక్క దిశ, దశను మార్చింది ఒక్క రాజ్యాంగమేనని, రాజ్యంగంను రచించిన అయనను అదర్శంగా తీసుకోవాలన్నారు. ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతుల పవిత్ర మాసమని, మహనీయుల అశయ సాధనలో సిఎం కెసిఆర్ బాగస్వాములు అవుతున్నారన్నారు. నగరం నడిబోడ్డున బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహంను ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. మహనీయులు కన్నకలలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అగడుగులు వెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ అనితారెడ్డి, చేవెళ్ల ఎమెల్యే కాలే యాదయ్య, డిసిఎంఎస్ చైర్మన్ క్రిష్ణారెడ్డి,చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, జడ్పిటిసి మర్పల్లి మాలతీ,ఎంపిటిల ఫోరం అద్యక్షుడు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, ఎంపిటిసి సత్యనారాయణ, సర్పంచులు మోహన్‌రెడ్డి, నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి,రమణారెడ్డి, మాదవరెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

13న మంత్రి హరీష్ రావు పర్యటన

-అన్ని ఏర్పాటు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

ఈ నెల 13న రాష్ట్ర వైద్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటన సందర్భంగా ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం అనంతగిరి గుట్టలోని టిబి ఆస్పత్రిలో తాత్కాలికంగంగా చేపట్టిన వైద్య కళాశాల నిర్మాణ పనులను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఇందులో భాగంగా పరిపాలన విభాగం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజియాలజీ,బయో కెమిస్ట్రీ విభాగం,లెక్చర్ హాల్స్,కామన్ బ్లాక్ నిర్మాణపు పనులను కలెక్టర్ పరిశీలించి అట్టి వివరాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు.శంకుస్థాపనలు చేయనున్న 50 పడకల ఆయుష్ ఆసుపత్రి సెంట్రల్ మెడికల్ స్టోర్ పనులను కలెక్టర్ పరిశీలించారు.ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రెండంతస్తులలో చేపట్టిన నిర్మాణ పనులను కూడా వైద్య శాఖ అధికారులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. మంత్రి పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగమణి,టిఎస్ఎంఎస్ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస రావు,డిఇ లక్ష్మీ నారాయణ ,మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డా.రామచంద్రయ్య,జిల్లా వైద్యశాఖ అధికారి పాల్వాన్ కుమార్,డిసిహెచ్ఎస్ ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని దివ్యాంగులకు పరికరాల పంపిణీకి దరఖాస్తుల స్వీకరణ

- చివరి గడువు 25వ తేదీ
-ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు స్వీకరణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని దివ్యాంగులకు పరికరాలు ఉచితంగ పంపిణీ చేయటానికి అవసరం ఉన్న వారి నుంచి ఈ నెల 25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి ఈ అకేశ్వర్‌రావు పేర్కొన్నారు. బుధవారం ఆయన పేర్కొంటూ జిల్లాలోని దివ్యాంగులకు ఉచితంగ రెట్రో పిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాలు, బ్యాటరీ వీల్ చైర్స్, లాప్‌టాప్‌లు, డైసీ ప్లేయర్స్, 4జి స్మార్ట్ ఫోన్స్, ట్రైసైకిల్స్, వీల్ చైర్స్, చంక కర్రలు, హియరింగ్ ఎయిడ్స్, వాకింగ్ స్టిక్స్, స్మార్ట్ కేన్స్, టిఎల్ఎం కిట్స్ మొదలైన పరికరాల కొరకు అర్హులైన దివ్యాంగుల అభ్యర్థుల నుంచి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ ఈ నెల 13వ తేదీ నుంచి 25వరకు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకున్న వారి ధరఖాస్తులను మాత్రమే స్వీకరించటం జరుగుతుందన్నారు. ఈ ధరఖాస్తులను చేసుకోవటానికి ఈ నెల 25వ తేదీ చివరి గడువు అని జిల్లా సంక్షేమ అధికారి అకేశ్వర్‌రావు సూచించారు. జిల్లాలోని దివ్యాంగులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏదేని ఇతర వివరాలకు జూనియర్ అసిస్టెంట్ కె.ముత్యాలు సెల్‌నెంబరు 9133231196 జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

సత్యాగ్రహ సభను విజయవంతం చేయాలి

-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి

వికారాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త: మంచిర్యాలలో ఈ నెల 14న జరగబోయే సత్యాగ్రహ సభ ఽ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టి.రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మాజీమంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ జయంతి రోజున మంచిర్యాల జిలాల్లో సత్యాగ్రహ సభ ఉంటుందని, దీనికి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ముఖ్యఅతిథిగా వస్తున్నార

కొర్రెముల వాసికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:
మండలంలోని కొర్రెముల గ్రామానికి చెందిన గ్యార అశోక్‌కు సీఎం రిలిఫ్ ఫండ్ కింద మంజూరైన రెండున్నర లక్షల చెక్కును బుధవారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్ గౌడ్, ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంటు బైనగారి నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ బొడ్డు నాగార్జున, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కె. నందు, కోళ్ల యాదగిరి, డి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని వెంకటయ్య మృతిపట్ల ప్రగాఢ సంతాపం

శామీర్‌పేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త
సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు,తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని వెంకటయ్య (98) మృతిపట్ల మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మాజీ ఎంపి, స్వాతంత్ర్య సమరయోధులు,తెలంగాణ సాయుధపోరాట యోధులు స్వర్గీయ బొమ్మగాని ధర్మబిక్షం సోదరుడు బొమ్మగాని వెంకటయ్య నగరంలో మృతిచెందినట్లు ఆయన తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొమ్మగాని ప్రభాకర్ తండ్రి బొమ్మగాని వెంకటయ్య వయోవృద్ధులుగా ఉంటూ అనారోగ్యంతో ఉండి మంగళవారం రాత్రి మృతి చెందటం పట్ల ప్రగాఢ సంతాపంను సాయిలుగౌడ్ తెలియజేశారు. బొమ్మగాని వెంకటయ్య మృతిపట్ల బాధిత కుటుంబానికి సాయిలుగౌడ్ ప్రగాఢ సానుబూతిని తెలియజేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

-జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య

కుల్కచర్ల;ఏప్రిల్ 12,ప్రభాతవార్త;
కుల్కచర్ల మండల సర్వసబ్య సమావేశం కుల్కచర్ల మండల ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం ఉదయం 10:30 నిమిషాలకు ప్రారంభమవుతున్నట్టు రైతులు వివిద గ్రామాల సర్పంచులు,అధికారులు హాజరు కావాలని తెలిపారు.ఎంపిపి సత్యమ్మ హరిశ్చందర్ అద్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరిగి శాసనసబ్యులు కొప్పుల మహేష్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి,జడ్‌పిటిసి రాందాస్‌నాయక్, మార్కెట్ కమిటి చైర్మన్ బృంగి హరికృష్ణ,ఎంపిడిఒ నాగవేణి,తభసీల్దార్ రమేష్‌కుమార్ హాజరవుతారని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.మండల పరిదిలోని అన్ని శాఖల అధికారులు,సర్పంచులు,ఎంపిటిసిలు,పంచాయతి కార్యదర్శులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.మండల ప్రజలు తమ సమస్యలను నేరుగా అదికారులకు తెలుపవచ్చని పరిష్కారం దిశగా అధికారులు సూచనలు అందిస్తారని మండల ప్రజలు ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవాలని తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధితో వైద్య ఖర్చులు

ఘట్‌కేసర్‌లో లబ్దిదారుకి సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

ఘట్‌కేసర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో బుధవారం ఆమె లబ్దిదారు రాజమణికి సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. రాజమణి అనారోగ్యంతో ఇటీవల ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా బిల్లు అధికం కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేసుకున్నది. ఈమేరకు సీఎం ఆర్ఎఫ్ కింద రూ.60,000లు మంజూరు కావడంతో చైర్‌పర్సన్ లబ్దిదారులు రాజమణిని శాలువాతో సన్మానించి చెక్కును అందజేశారు. పేదలు అనారోగ్యంతో చికిత్స చేయించుకుంటే ఆర్థికసాయంగా సీఎం ఆర్ఎఫ్ నుంచి అందిస్తున్నారని మంత్రి మల్లారెడ్డి ద్వారా సహాయనిధి చెక్కులు మంజూరు చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, నాయకులు బర్ల రాధాకృష్ణ, వెంకట్‌రెడ్డిలు ఉన్నారు.

ఎయిమ్స్ ఈడి బాటియాకు ఎంపిపి సన్మానం

-కేంద్రం రూ.1,366 కోట్లు మంజూరుపై హర్షం

ఎయిమ్స్ ఈడి వికాస్‌బాటియాను సన్మానిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:
అఖిలభారత వైద్య విజ్ఞాన సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ వికాస్‌బాటియాను బుధవారం ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి సన్మానించారు. యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ సమీపంలోని ఎయిమ్స్‌లో ఈడిని ఎంపిపి మర్యాదపూర్వకంగా కలిసి అభివృద్దిపై కొద్దిసేపు చర్చించారు. ఎయిమ్స్ అభివృద్దికి కేంద్రప్రభుత్వం రూ.1,366 కోట్లు మంజూరు చేయడం పట్ల ఎంపిపి పీఎం నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఎయిమ్స్‌లో రూ.10లతో రోగి పేరు నమోదు చేసుకుంటే వైద్యులను కలిసి అనారోగ్యంపై తెలియజేయవచ్చని, రాయితీపై వివిధ రోగనిర్ధారణ పరీక్షలు చేస్తున్నారని పేదప్రజలకు చౌకగా ఖరీదైన వైద్యసేవలు అందిస్తున్నారని తెలిపారు. ఎయిమ్స్‌కు కేటాయించిన 201 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పగించకుండా ఆలస్యం చేయడంతో వైద్యఆసుపత్రి అభివృద్దికి ఆటంకం కల్గుతుందన్నారు. ఘట్‌కేసర్, బీబీనగర్ పరిసరాల ప్రజలు నిత్యం ఎయిమ్స్‌కు వైద్య చికిత్స కోసం వస్తున్నారని రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఎంపిపి కోరారు. ఎంపిపి వెంట కాసుల వెంకటేశ్, గుమ్మడి ప్రవీణ్‌లు ఉన్నారు.

ఎన్ఆర్ఈజిఎస్ కూలీలకు వేతనాల పెంపుపై హర్షం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హమీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు కేంద్రప్రభుత్వం వేతనాలను పెంచిందని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో నర్సరీలో పనిచేస్తున్న ఉపాధిహమీ కూలీలను ఎంపిపి సుదర్శన్‌రెడ్డి శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించారు. ఉపాధి కూలీలకు రోజుకు రూ.240 వేతనం ఇచ్చేవారని కేంద్రప్రభుత్వం రూ.272లకు పెంచడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కూలీలకు వేతనాలు పెంచిన కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. హరితహారం చెట్ల నిర్వహణ, నర్సరీలు, పల్లె ప్రకృతి వానాలను నిర్వహిస్తూ గ్రామపంచాయతీలకు జాతీయ అవార్డులు వచ్చేలా కూలీలు కృషి చేశారని పేర్కొన్నారు.

చేవెళ్ల మండల పామెన గ్రామంలో పల్లె పల్లెకు ఓబిసి ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా బిజెపి ప్రభుత్వపథకాలను వివరిస్తున్న చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి,జిల్లా ప్రదాన కార్యదర్శి జి.వెంకటరెడ్డి తదితరులు. (చేవెళ్ల – ప్రభాతవార్త)

శరవేగంగా మున్సిపాలిటీలు అభివృద్ధి : మంత్రి మల్లారెడ్డి

-వైకుంఠ రథానికి పూజలు చేసి ప్రారంభోత్సవం చేసిన మంత్రి

దమ్మాయిగూడ మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి.

దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద వైకుంఠ రథాన్ని ప్రారంభోత్సవం చేసిన మంత్రి మల్లారెడ్డి

కీసర, ఏప్రిల్ 12, ప్రభాతవార్త: బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మున్సిపాల్టిలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. దమ్మాయిగూడ మున్సిపల్ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతశ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంతో దూసుకుపోతున్నాయని అన్నారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాల్టిలు ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ముందున్నాయని అన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతశ్రీకాంత్ గౌడ్ నాలుగున్నర కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు సమావేశంలో ప్రతిపాదించిన తీర్మానాలకు సభ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. సమావేశనంతరం పదమూడున్నర లక్షల రూపాయలతో కోనుగోలు చేసిన వైకుంఠరథాన్ని మంత్రి మల్లారెడ్డి కొబ్బరికాయకొట్టి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, కమిషనర్ ఎ. స్వామి, డీఈఈ సుమతి, మేనేజర్ ఎ. వెంకటేశం, కౌన్సిలర్లు నాను నాయక్, ఎన్. సుజాత, కె. హేమలత, వెంకటేశ్, ఎం. పావని రెడ్డి, స్వప్న, జి. సరిత, ఎం. శ్రీలత, జి. వెంకట రమణ, పి. అనురాధ, వి. రమేశ్ గౌడ్, ఎం. నర్సింహారెడ్డి, ఎం. మోనిక, ఆర్. శ్రీహరి గౌడ్, కో ఆప్షన్‌సభ్యులు వహీద బేగం, కె. చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం

-చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి

చేవెళ్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త
గ్రామాల్లో నెలకోన్న సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి అన్నారు. బుదవారం చేవెళ్ళ మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. చేవెళ్ల మండలంలో విద్యుత్ సక్రమంగా ఉండటంలేదని, విద్యుత్ అధికారులు సకాలంలో స్పందించడంలేదని ఎంపిటిసిలు, సర్పంచులు అగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లోని రోడ్లు గుంతలు పడి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటు సంబంధిత పంచాయతీ రాజ్ శాఖ, ఆర్‌అండ్‌బి శాఖ అదికారులు పట్టించుకోవడంలేదని సభ్యులు అగ్రహం వ్యక్తం చేశారు. చేవెళ్ల మండలంలోని సమస్యలను ఎప్పటికప్పుడు తెలసుకుని పరిష్కరించాలని, సభ్యులకు అధికారులు సమాదానం చేప్పాలని ఎంపిపి విజయలక్ష్మి అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు జవాబు దారితనంగా పనిచేయాలన్నారు.విదులను నిర్లక్ష్యంగా చేస్తే సహించేదిలేదన్నారు. అధికారులు భాద్యతగా పనిచేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా చేవెళ్ల మండలంలోని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు నిరంతరం పాటుపడుతున్నామన్నారు. సర్వసభ్య సమావేశంకు దుమ్మా కోట్టిన అధికారులపై నివెదిక తయారు చేయానలి ఎంపిడిఒ రాజ్‌కుమార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రాజ్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎండిఒ విఠలేశ్వర్, ఎంపిటిసిలు, సర్పంచలు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి

జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనం

రాయపోల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాల ప్రొబెషన్ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా క్రమబద్ధీకరించుటకై సిఎం కేసిఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బుధవారం రాయపోల్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపిడి సతీష్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎనలేనిదన్నారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 2019 ఏప్రిల్ 11న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకాలు చేపట్టారని, అప్పుడు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని మాత్రమే నిర్ణయించారని మళ్లీ కాలాన్ని సంవత్సరం పొడిగించినప్పటికి 2023 ఏప్రిల్ 11తో నాలుగు సంవత్సరాలు ప్రొబెషన్ కాలం పూర్తయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ శ్రమను గుర్తించి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతున్నామన్నారు. నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలన్నారు. ఓపిఎస్‌లను జెపిఎస్‌లగా మార్చాలన్నారు. గత రెండు నెలలుగా వేతనాలే చెల్లించలేదని, వెంటనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి అనిత, ఎంపీడీవో మునయ్య, ఎంపీవో లక్ష్మినారాయణ, గ్రామ సర్పంచ్ మౌనికరాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరి పంటను పరిశీలించిన ఏఓ

మర్కుక్, ఏప్రిల్ 12 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పలు గ్రామాల్లో వరి పంట పొలాలను మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి ఏఈఓలు రజినికాంత్, విష్ణువర్ధన్‌లతోకలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో మొగి పురుగు ఎక్కువగా ఆశిస్తుందని అన్నారు. నారుమడిలో ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే ఆనిన తర్వాత తెల్లకంకులు బయటకు వస్తాయన్నారు. ఆలస్యంగా లేదా ముదురు నారు నాటడం, కరువు పరిస్థితులు, తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి సూర్యరశ్మి రోజుకు 7 గంటలు కంటే ఎక్కువ, నత్రజని తక్కువగా వాడటం వల్ల కాండం బలహీనం కావడం జరుగుతుందన్నారు. ఆ పురుగు ఆశించడానికి అనుకూలం ముఖ్యంగా యాసంగి వరి పైరులో ఎక్కువగా ఆశిస్తుందన్నారు. కావున రైతులు వరి నాటిన 10 నుండి 15 రోజుల మధ్యలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 4 కిలోలు లేదా బరోజ్ 3 కిలోలు గుళికలు లేదా ఫ్లూబెండమైడ్ గుళికలు 5 కిలోలు లేదా ఫిప్రోనిల్ 6 కిలోల గుళికలు 10 కిలోల ఇసుకలో కలిపి తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి

దుబ్బాక, ఏప్రిల్ 12, ప్రభాతవాత్త: నాలుగు సంవత్సరాలుగా పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని దుబ్బాక ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, జడ్పిటిసి కడతాల రవింధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ చింతల జ్యోతికృష్ణ, ఎంపిడిఒ భాస్కర వర్మలకు దుబ్బాక మండల గ్రామ పంచాయతీ జూనియర్ కార్యదర్శులు బుధవారం వినతి పత్రాన్ని అందించారు. గ్రామ పంచాయతీల జూనియర్ కార్యదర్శులు 4 సంవత్సారాల ప్రొబేషనరీ కాలాన్ని విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా దుబ్బాకలో ఎంపిడిఒ కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళన నిర్వహించుకోవాడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా దుబ్బాక ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, జడ్పిటిసి కడతాల రవింధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ చింతల జ్యోతికృష్ణలు హాజరైయారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామంలో గత నాటుగు సంవత్సరాలుగా విధులు నిర్వహించడం జరుగుతుందని, ప్రజాలకు సేవ చెయడంతో పాటుగా గ్రామంలో సానిటేషన్, వీది దీపాలు, ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శులను తెలంగాణ సర్కార్ గుర్తించి క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

-ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మర్కుక్, ఏప్రిల్ 12 (ప్రభాతవార్త): యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చేబర్తిలో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన చేబర్తి క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలను ప్రతాప్‌రెడ్డి ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, సర్పంచ్ అశోక్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసంతోపాటు శరీర దృఢత్వం కలుగుతుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం హయాంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మర్కుక్ సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి గోలి నరేందర్, ఉపసర్పంచ్ స్వామి, మహనీయుల కమిటీ మండల ఆర్గనైజర్ చిన్నికృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

రమణీయంగా వెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలు

కొండపాక, ఏప్రిల్ 12, ప్రభాతవార్త : దుద్దెడలోని వేణుగోపాల సహిత వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహోత్సవాలు బుధవారం నాటికి ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో మూడవ రోజున మూలమంత్రి హవనం నిర్వహించారు. ఈ సందర్భంగా అలివేలుమంగా పద్మావతి సహిత శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట స్వయంభూ శంభు దేవాలయం నుండి శ్రీవెంకటేశ్వరస్వామి ఎదుర్కొలు తంతు జరిపించారు. అనంతరం ఆలయంలో అత్యంత సుందరంగా అలంకరించిన కల్యాణ వెదికపై అలివేలుమంగా, పద్మావతి సమ్మేత శ్రీనివాసుని ఉత్సవ మూర్తులకు కల్యాణోత్సవం జరిపించారు. కన్యాదాతలుగా మంచాల విజయలక్ష్మి శ్రీనివాస్ దంపతులు వ్యవహరించగా, త్రిపాటి నారాయణమూర్తి శర్మ కోట శ్రీనివాస శర్మ, వేలేటి రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన శ్రీవారి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. సర్పంచ్ అరెపల్లి మహదేవ్, గోపాల్‌రెడ్డి, వడ్లకొండ శ్రీనివాస్, పబ్బేజు రాజయ్య కల్యాణంలో పాల్గొ న్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మూల విగ్రహలకు అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో గొనె శ్రీనివాస్, చింతకింది రఘు, జంగిటి బాబు, సుంచు ఉపేందర్, శివాజీ, పెద్ది శంకరయ్య, పెద్ది శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచన విధానంలోనే సిఎం కెసిఆర్ పరిపాలన

రైతుబంధు రాష్ట్ర నాయకుడు దేవి రవీందర్

కొండపాక, ఏప్రిల్ 12, ప్రభాతవార్త : హైదరాబాద్ నడిబొడ్డున భారత దేశంలోనే ఎత్తయిన భారత రాజ్యంగ నిర్మాత, ప్రపంచ మేధావి డా॥ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ సందర్శించారు. బుధవారం సర్పంచ్ పెర్క కల్పన, స్వామి, మాజీ సర్పంచ్ బొడపట్ల ఐలం శివ, గౌటి అనిల్‌తో కలిసి మాట్లాడుతూ హైదరాబాద్‌లోని హుస్సేనసాగర్ పక్కన 125 అడుగు ఎత్తయిన భారీ విగ్రహాన్ని సీఎం కేసీఆర్ ఏర్పాటు చేయడం సంతోషించతగ్గ విషయమన్నారు. అంబేద్కర్ అలోచన విధానంలోనే సీఎం కేసీఆర్ పరిపాలన సాగిస్తున్నరని కొనియాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యంగంలోని అర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని సీఎం కేసీఆర్ చాలా సందర్భంల్లో ప్రకటించారని తెలిపారు. దేశంలోనే ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటుచేసి అంబేద్కర్‌పై, రాజ్యంగంపై ఉన్న కృతజ్ఞతభావాన్ని చాటుకున్న సీఎం కేసీఆర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజ్యంగం రాసిన మహనీయుని విగ్రహాన్ని అసేంబ్లీలో పెట్టాడానికి గత ప్రభుత్వాల పాలనలో ధర్నాలు, రాస్తారోకోలు చేయాల్సి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ పరిపాలన భవనంకు అంబేద్కర్ పేరు పెట్టడం, హైదరాబాద్ నడిబొడ్డున ఆయన భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈనెల 14న అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం కేసీఆర్ అవిష్కరించనున్నారని ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని ప్రజలు నలు మూలలనుండి ఆధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రైతాంగ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తాం

ఎఐకెఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్తిరెడ్డి

కొమురవెల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :
రైతాంగ పోరాటంలో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్)ది చారిత్రాత్మకమైన పోరాటమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, రైతు సంఘం నాయకులు నక్కల యాదవరెడ్డి అన్నారు. ఏఐకేఎస్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం కొమురవెల్లి, ఐనాపూర్ గ్రామాల్లో ఏఐకేఎస్ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారం కోసం స్వాతంత్ర్యానికి పూర్వం 1936లోనే ఏఐకేఎస్ ఏర్పడిందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసిన ఘనత ఏఐకేఎస్‌కే ఉందన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన రైతు వ్యతిరేక చట్టాలపై జరిగిన పోరాటంలో ఏఐకేఎస్ కీలక పాత్ర పోషించిందన్నారు. పార్లమెంటులో రైతుకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చట్టం తేవాలని విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తుందన్నారు. నరేంద్రమోడీ పూర్తిగా రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని తెలిపారు.

మోడీ కార్పొరేట్ సంస్థల కొమ్ముకాస్తూ పేదలకు అన్యాయం చేస్తు న్నారని పేర్కొన్నారు. రైతాంగ సమస్యలు పరి ష్కారం అయ్యే వరకు అమరవీరుల అశయాలకు అనుగుణంగా ఏఐకేఎస్ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, పుల్లంపల్లి సాయిలు, కానుల రాజు, కనకయ్య, పాశం చంద్రయ్య, భిక్షపతి, కర్రోల ఎల్లయ్య, దాసరి మహేష్, తాడూరు నరేష్, సార్ల యాదయ్య, దాసరి బాలస్వామి, పాకనాటి భాను, ఏసు రవీందర్, పగనాటి మల్లయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐకెఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

చెర్వులో పడి బాలిక మృతి

యాలాల ఏప్రిల్ 12,ప్రభాతవార్త :
చెర్వులో పడి బాలిక మృతి చెందిన ఘటన యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్గనూర్ గ్రామ పంచాయతీ అనుబందగ్రామమైన మల్‌రెడ్డిపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది.యాలాల ఎస్ఐ,ఎ,అరవింద్ తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి...మల్‌రెడ్డి పల్లి గ్రామానికి చెందిన చిన్న అంజిలప్ప కూతురు శిరీష(16) గత కొంత కాలంగా మతి స్థిమితం లేకుండా ఉంది.మంగళవారం ఉదయం ఇంటినుంచి వెళ్లిన ఆమె సాయంత్రం వరకు తిరిగి రాలేదు.దీంతో బాలిక తండ్రి తన కూతురు కనిపించకుండా పోయిందని పోలీసులకు పిర్యాదు చేశాడు.పోలీసులు బాలిక మిస్సింగ్ అయినట్లు కేసు నమోదు చేశారు.మృతురాలి తల్లిదండ్రుల్లు ఆమస్తులు వెతకగా బుదవారం మల్‌రెడ్డి పల్లి చెర్వులో శవమై కనిపించింది.పోలీసులకు సమాచారం ఇవ్వగా శవాన్ని చెర్వులోంచి వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం తాండూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.మృతురాలి కుటీంభికుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొనిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరవింద్ తెలపారు. ఇదిలా ఉండగా వారం పది రోజుల్లో ఇదే చెర్వులో పదవతరగతి చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకని చని పోవడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బాలికపై అత్యాచారం

కడ్తాల్,ఏప్రిల్ 12 ప్రభాతవార్త :
కడ్తాల్ మండల పరిధిలోని గానుగుమర్ల తండాలో మైనర్ బాలికపై సర్పంచ్ భర్త అత్యాచారం చేసిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకార నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని ఓ తండాకు చెందిన భార్యాభర్తలు తమ కూతురుతో కలిసి గతకొన్ని రోజుల క్రితం సర్పంచ్ భర్త వ్యవసాయ పొలంలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మైనర్ బాలికపై కన్నేసిన సర్పంచ్ భర్త బాలిక తల్లిదండ్రులు లేని సమయంలో బాలికపై పలుమార్లు అ

శంషాబాద్‌లో రూ.11-55 కోట్ల రూపాయలతో మౌలిక వసతులు కల్పిస్తాం

-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,తదితరులు

శంషాబాద్ ఏప్రిల్12,ప్రభాతవార్త :

శంషాబాద్ మున్సిపల్ పరిధిలో టియుఎఫ్ఐడిసి పథకం కింద మంజూరై నిధులతో మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.మున్సిపల్ పరిధిలోని ఆర్.బి నగర్,మధుర నగర్,రాల్లగూడ ఉట్‌పల్లి,పోచమ్మ బస్తీ,వికర్ సెక్షన్ కాలనీ జెండా చౌరస్తా 18వ వార్డు ఆరవ వార్డులలో చేపట్టిన వివిధ పనులకు స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బుధవారం ప్రారంభించారు.ప్రజలకు బస్తీల లో మౌలిక వసతుల కల్పన కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి తో పని చేస్తున్నదని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు వెచ్చించి కార్యక్ర మాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.మధురానగర్‌లో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. శంషాబాద్ మున్సిపాలిటీలో సమస్యలు లేని మున్సిపాలిటీగా మార్చాల ని కృషి చేస్తున్నట్లు ప్రకాష్ గౌడ్ తెలిపారు.ఈ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంక టేష్ గౌడ్,కమిషనర్ భోగేశ్వరులు,స్థానిక కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ గౌ డ్,మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా ,కో ఆప్షన్ మెంబర్ చేవెళ్ల కవితా ప్రసాద్, స్థానిక నాయకులు తోట రాములు ముదిరాజ్,పవన్ గౌడ్,జై శ్రీనివాస్, జిట్టే సిద్దులు,సంతోష,ప్రభాకర్,నామ చంద్రశేఖర్,దీపా,మల్లేష్,ఈదుల న రసింహ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ సాధించే వరకు పోరాడతాం

జాకారం గ్రామంలో సంతకాల సేకరణ చేస్తున్న బీఎస్‌పి నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 12,(ప్రభాతవార్త):

బీసిలకు 50శాతం రిజర్వేషన్ సాధించేంత వరకు పోరాడుతామని బీఎస్ పి మండల అధ్యక్షుడు అనంతయ్య అన్నారు. బుధవారం జిల్లెడు చౌదరి గూడ మండలంలోని జాకారం గ్రామంలో బీసి రిజర్వేషన్ సాధన కోసం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించారని అన్నారు. పేద నిరుపేద ప్రజలకు చట్టబద్ధత కల్పించేందుకు ప్రవీణ్‌కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లోని ప్రజలకు తమ పార్టీకి పూర్తి స్థా యిలో మద్దతు తెలుపుతున్నారని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మల్లేష్‌యాదవ్, బాలయ్య, యాదయ్య, వెంకటేష్, సాయిలు, సాయ న్న తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

-జడ్పీటిసి దశరథ్ నాయక్

జడ్పీటిసి దశరథ్ నాయక్, సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా

కడ్తాల్,ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం అందత్వ నిర్మూలన కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టి న కంటి వెలుగు కార్యక్రమంలో జీవితాలకు కొత్త వెలుగు లభిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని జడ్పీటిసి దశరథ్ నాయక్, సింగి ల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్త అన్నారు. కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కడ్తాల్ జడ్పీ టిసి దశరథ్ నాయక్, సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, స్థాని క సర్పంచ్ యాదయ్యలు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుందని లక్షలాది మందికి తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు ద్వారా అత్యాధునిక పరికరాలను వినియోగించి నేత్ర పరీక్షలు నిర్వహిస్తుం దని తెలిపారు. కంటి వెలుగు శిబిరం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవా లని జడ్పీటిసి దశరథ్ నాయక్ సూచించారు. కార్యక్రమంలో వైద్యబృం దం, రైతు సమన్వయ కమిటి అధ్యక్షులు జోగువీరయ్య, ఉపసర్పంచ్ వినోద్‌కుమార్, నాయకులు వెంకట్‌రెడ్డి, జంగయ్య యాదవ్, రాజు, నర సింహ,ఆశా వర్కర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులతో గ్రామ సర్పంచ్

షాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని కుర్వగూడ గ్రామ సర్పంచ్ సంధ్యామల్లిఖార్జున్‌గౌడ్ తెలిపారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని కుర్వగూడ గ్రామంలో పట్నం మహేందర్‌రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈవైద్య శిబిరంలో 358మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈవైద్య శిబిరంలో వైద్యులు రఫీ , పృద్విరెడ్డి, తేజరెడ్డి, రంజిత్‌కుమార్, రమపతి రావు, పవిత్రరెడ్డి, శిరీష, మమతారెడ్డి, సుమాన్‌కుమార్‌లు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

దేవేళ్ల మండల ముదిమ్యాల గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన సర్పంచ్ శేరి సన్నలంత దర్శన్‌ను బుధవారం ఘనంగా సన్మానించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి,జడ్పి చైర్మన్ అనితారెడ్డి, దేవేళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, డిసిఎంఎస్ చైర్మన్ క్రిష్టారెడ్డి, తలారం సర్పంచ్ నరేందర్, నాయకులు మర్పల్లి క్రిష్టారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ తదితరులు (దేవేళ్ల – ప్రభాతవార్త)

దేశ ప్రజలు కెసిఆర్ వైపు చూస్తున్నారు : ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

తలకొండపల్లి ఏప్రిల్12,ప్రభాతవార్త :

దేశ ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులై కెసిఆర్ వైపు చూస్తున్నారని కాబో యే ప్రధానమంత్రి కెసిఆర్ అని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. బుధవారం చుక్కాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్ అధ్యక్షతన బీఆర్ఎస్ సమ్మేళనని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ,జడ్పిటిసిలు,జరుపుల దశరథ్ నాయక్, ఆమనగల్ జడ్పిటిసి నాయక్,రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి,నియోజక వర్గం సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్,కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ హె డ్మా సత్యం అమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో దూసుకు వెళ్తుందని దేశంలోని ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.బిజెపి అధికారం కోసం అన్ని అబద్దా లు చెప్పి అడ్డదారులు తొక్కుతుందని అసత్య ప్రచారం చేస్తుందని వారికి బుద్ధి చేప్పే రోజులు దగ్గర పడ్డాయని అని ఆయన అన్నారు.రాష్ట్ర పర్యటనకు దేశ ప్ర ధాని వచ్చినప్పుడు కూడా పచ్చి అబద్దాలు చెప్పారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆత్మవిశ్వాసంతో

సమావేశంలో మాట్లాడుతున్న జైపాల్ యాదవ్

ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు సుధాకర్ రెడ్డి,సరిత గణేష్,వందన శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్‌లు,జయమ్మ వెంకట య్య,హైమావతి,ఈశ్వర్,అల్విలా స్వప్న,భాస్కర్ రెడ్డి,ధరణి శివశంకర్ రెడ్డి,వరల క్ష్మీ,రాజేందర్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,రైతు సమన్వయ మండల అధ్యక్షుడు పద్మ నరసింహ,జగన్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,పాల్గొన్నారు.

చిల్లర రాజకీయాలు చేస్తే ఊరుకోం

-నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది

-కాంగ్రెస్ నేతలపై నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ నాయకులు



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నందిగామ ఏప్రిల్12,ప్రభాతవార్త :

కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని,చిల్లర రాజకీయా లు చేస్తే చూస్తూ ఊరుకోనే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా హెచ్చరించారు.బీఆర్ఎస్ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ అభివృద్ధి పథకాలను ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరితే భయంభ్రాంతులకు గురి చేసి పార్టీలో చేర్చుకున్నారని కాంగ్రెస్ నేతల ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.ఈ విషయంపై బుధవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో పార్టీలో చేరిన మాజీ ఉప సర్పంచ్ చించోటి కృష్ణ గౌడ్,మాజీ వార్డు సభ్యుడు టైలర్ కృష్ణ, ఉమ్మెంతాల స్వామి,గడ్డమీది శ్రీను,మెక్కోండ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ...తాము ఎవరి బలవంతంగాని,ఒత్తిడిగాని లేకుండా బీఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాల కు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఖరాఖండిగా చెప్పారు.ఎన్నోఎళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన గుర్తింపే లేదని మేం మా ఇష్టంతో స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరితే మా మీద లేని పోని ఆరోపణలు ,నిందలు వేయడం సరికాదని హెచ్చ రించారు.అంతిరెడ్డి గూడ బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎంబడి రవి యాదవ్ మాట్లాడుతూ...ఇంకా పదేళ్లయిన కాంగ్రెస్ వచ్చేదిలేదు,సచ్చేదిలేదని ,కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావగా అభివర్ణించారు.అభివృద్ధి లక్ష్యంగా పనిచే స్తూన్న మా ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌ను,జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్, సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డిలపై అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరిం చారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు ఎన్.దామోదర్ రెడ్డి,చెన్నయ్య, తుప్పు డు నర్సింలు,శివ్వగల్లి జంగయ్య,మొర్పు మల్లేష్,తమ్మలి రమేష్,శ్రీకాంత్ కార్య కర్తలు,తదితరులు పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లో ఊరు వెళ్తున్నారా జాగ్రత్త : సిఐ గురువయ్యగౌడ్

షాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :

వేసవి సెలవుల్లోఊరు వెళ్లితే, ఇల్లు జర భద్రంగా ఉండేందుకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని షాబా ద్ సీఐ గురువయ్యగౌడ్ తెలిపారు. వేసవి సెలవుల్లో ఊరు వెళ్లితే, దొంగతనాలు జరగకుండా తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.... వేసవి సెలవుల్లో ఇల్లు వదిలి ఊరు వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారు, వెండి ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చు కోవాలన్నారు. లేకుంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని సూచించారు. సెలవులలో బయటకు వెళ్తున్నప్పుడు ఇంటికి సెక్యూరిటీ అలా రం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోవడం మంచి దన్నారు. మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టం ఉన్న తాళం అమర్చుకోవడంతో పాటు, తాళం వేసి ఊరికి వెళ్లవల్సి వస్తే మీ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచా రం ఇవ్వాలన్నారు. కాలనీల్లో ఎవరైనా అనుమానా స్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు కానీ, 100కు డయల్ చేసి తప్పనిసరిగా సమా చా రం ఇవ్వాలని సూచించారు. మీ వాహనాలను మీ ఇం టి ఆవరణలోనే పార్కు చేసి, వాహనానికి తాళం వే యాలన్నారు. ఇంటికి నమ్మకమైన వాచ్‌మెన్‌లను నియ మించుకోవాలన్నారు. మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమె రాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు చూసుకునే విధంగా చేసుకోవాలన్నారు. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్, పాల ప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలని, వాటిని గమనించి నేర స్తులు దొంగతనాలకు పాల్పడుతారన్న విషయాన్ని గు ర్తుంచుకోవాలన్నారు. మెయిన్ డోర్‌కు తాళం వేసినప్ప టికి అవి కనిపించకుండా కర్టెన్స్ కవర్ చేయడం మం చిదని, బయటకు వెళ్లేటప్పుడు ఇంటి లోప, బయట కూడా కనీసం ఒక లైట్ వేసి ఉండేలా చూసుకోవాల న్నారు. నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్లకు మీరు ఇం ట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండ మని చెప్పడం మంచిద న్నారు. మీ ఇంటికి వచ్చే, వెళ్లే దారులు, ఇంటిలోపల సీసీ కెమెరాలు అమర్చుకుని, డీవీర్ కనపడకుండా రహస్య ప్రదేశంలో పెట్టుకోవాల న్నారు. అల్మారా, కప్ బోర్డ్స్ సంబంధించిన తాళాలు కామన్ ఏరి యాలో భద్రపర్చకుండా మరింత రహ స్యంగా ఉండే ప్రదేశాలను ఎంచుకుని భద్రపర్చాలని తెలిపారు. బంగారు ఆభరణాలు వేసుకుని ఫంక్షన్‌కు, గుడికి వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మీరు బయటికి వెళ్లిన విషయా న్ని ఇతరులకు షేర్ చేయకూడదని సూచించారు. తది తర జాగ్రత్తలు తీసుకుంటే వేసవి సెలవులకు వెళ్లి వచ్చి న మన ఇల్లు భద్రంగా ఉంటుందన్నారు. అం దుకు అందరూ జాగ్రత్తలు పాటించి సంతోషంగా వేసవి సెల వులను జరుపుకోవాలని సీఐ తెలిపారు.

నియంత పాలనలో నిరుద్యోగులు అవస్థలు

- వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం

షాద్‌నగర్, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త) :

తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని, గత 9 ఏళ్లుగా ఎందరో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైఎస్సార్ టీపీ పార్టీ నియో జకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం ఆవేదన వ్యక్తం చేశారు. టి-సేవ్ కార్యక్ర మంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అవలంభిస్తున్న నియంత పాలనను నిరసిస్తూ అధికారులకు వినతి పత్రం అందజేసే కార్యక్రమాలను చేపట్టారు. అందులో భాగంగానే బుధవారం వైఎస్సార్ టీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి. ఇబ్రహీం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో వైఎస్సార్ టీపీ పార్టీ నాయ కులు రెవెన్యూ డివిజన్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... అగమవుతున్నా నిరుద్యోగుల జీవితాలకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని, బీఆర్ఎస్ పార్టీ పై తీరుగుబాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఇటీవలే అధికార పార్టీ అవలంభిస్తున్న తీరుపై పోరాటం చేయడానికి వైఎస్సార్ టీపీ పార్టీ అధినేత్రి శర్మిలమ్మ ప్రతిపక్షా పార్టీలకు, ప్రజా సంఘాలకు పిలుపునిచ్చారని ఆయన అన్నా రు. బీఆర్ఎస్ పై పోరాటం చేసేందుకే టి-సేవ్ కార్యక్రమాన్ని చేపట్టామని,



వినతి పత్రం అందజేస్తున్న వైఎస్సార్ టీపీ పార్టీ నాయకులు

అందరు కలిసి రావాలని, పార్టీలకు అతీతంగా నిరుద్యోగుల కోసం పోరాడుదా మని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ యువత విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శీలం శ్రీను, పట్టణ అధ్యక్షుడు డేవిడ్ రాజు, వంశీ, పైజాన్, మండల అధ్యక్షుడు నర్సింహా, ఇసాక్, బిక్షపతి, ప్రకాష్, చారి, రాము, సాయి, కొక్కు రవి తదితరులు పాల్గొన్నారు.

వార్డు మాజీ సభ్యుడు జంగయ్య సేవలు చిరస్మరణీయం

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త) :

షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని సోలీపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు జంగయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, జంగయ్య పార్టీకి, ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డ సోలీపూర్ మాజీ వార్డు సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగపాగ జంగయ్య మృతదేహాన్ని బుధవారం ఉదయం వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ నాయకులు సందర్శించి జంగయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంగయ్య భౌతిక కాయంపై వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి నివాళులర్పించి ఒక మంచి నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జంగ య్య అంత్యక్రియలకు గాను ఆయన కుమారుడికి రూ.15వేలు ఆర్థిక సహాజం అందజేశారు. జంగయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని వీర్లపల్లి శంకర్ ఈ సందర్భంగా జంగయ్య కుటుంబానికి తెలిపి మనోధైర్యాన్ని ఇచ్చారు. జంగయ్య కు నివాళులర్పించిన వారిలో అందె మోహన్, పులిమామిడి రాజేష్‌గౌడ్, సింగపాగ అనీల్, అంతయ్య, రమేష్ తదితరులున్నారు.

ఐఎన్టీఎస్ఓ పోటీ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

- అభినందించిన పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు

షాద్‌నగర్, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ (ఐఎన్టీఎస్ఓ) వారు నిర్వహించిన పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించి విజయడంకా మోగించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ ఆనంద్, యాజమాన్యం అభినందించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆనంద్ మాట్లాడుతూ... ఏటీఎస్ఓ విభాగంలో రెండవ బహుమతి అమీన్ మహమ్మద్ డిజిటల్ వాచ్, మూడవ బహుమతి సింగ్ నిత్యకు ఐ ఓన్ టీవీ, ఐదవ బహుమతి అనుష్ట చిన్న వైర్లెస్ హెడ్స్ట్, వీటితో పాటు 12 హెడ్స్ట్స్, 8 వాక్యూమ్ వాటర్ బాటిల్స్, 13 జామెంట్రీ బాక్సులు, 51మంది విద్యార్థులు స్వర్ణ పథకాలు, మెరిటి సర్టిఫికెట్లు, 9వ తరగతి చదువుతున్న విశ్వజ స్పెషల్ త్రీ హెడ్సెట్స్ కైవలం చేసుకున్నారని ఆయన తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి అత్యు త్తమ ర్యాంకులు సాధించారని వారందరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిజేస్తు న్నామని అన్నారు. మున్ముందు మరిన్ని పోటీ పరీక్షల్లో రాణించాలని విద్యార్థుల ను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, శ్రీ విద్య, డీజీఎం సుధాకర్, ఆర్ఐ రఘు, అకాడమిక్ కో ఆర్డినేటర్ మధు, డీన్ తిరుమల్ రెడ్డి, సి.బ్యాచ్ ఇంచార్జీ వీరేందర్, ఐఎన్టీఎస్ఓ ఇంఛార్జీ భానుచందర్, ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగుతో కంటిచూపు సమస్యలు దూరం

ఘటకేసర్ మినర్వాస్కూల్‌లో కంటివెలుగు శిభిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

ఘటకేసర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

ప్రజలు ఎదుర్కొంటున్న దృష్టిలోపాల సమస్యలు తీర్చే ందుకే రాష్ట్ర ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమం చేపట్టిందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘటకేసర్ మున్సిపల్ 18వ వార్డులోని మినర్వా గ్రామర్‌స్కూల్ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన రెండోవిడత కంటివెలుగు కార్యక్రమం 52వ రోజు కాగా ఆమె విచ్చేసి శిభిరాన్ని సందర్శిం చారు. కంటివెలుగు ద్వారా ధృష్టిసమస్యలతో భాధపడుతున్న వారికి ఉచితంగా చుక్కల మంధు, కళ్లజోళ్లు అందజేస్తున్నారని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో మరో రెండు రోజుల పాటు కంటివెలుగు శిభిరం నిర్వహిస్తారని 18 సంవత్సరాలు పైబడిన వారు నేత్ర పరీక్షలు చేయిం చుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పలు గుల మాధవరెడ్డి, కౌన్సిలర్ కుతాడి రవీందర్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేం దర్, పిహెచ్ఎన్ విమల, అప్తమాలజిస్ శిరీష, ఎఎన్ఎంలు విజయ, రాజేశ్వరీ, ఆశావర్కర్లు దుర్గ, మాధవి, డిఈఓ సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

అంతిరెడ్డిపల్లిబావిలో పడి వ్యక్తి మృతి

దోమ.ఏప్రిల్ 12 ప్రభాతవార్త : తాగిన మైకంలో బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుదవారం నాడు దోమ మండల పరిదిలోని అంతిరెడ్డిపల్లి గ్రామంలో జరిగింది.పోలిసులు,మృతుని బార్య తెలిపిన వివరాల ప్రకారం అంతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బుడగజంగం చిన్నా (26) చుట్టు పక్క గ్రామా లలో ప్లాస్టిక్,ఇతర పాతసామానులు వేరుతూ జీవనం సాగించేవాడు.నాలుగు సంవత్సరాల క్రితంబుడగజంగం మంజులతో పెళ్లి జరిగింది.పెళ్ళిఅయిన తరు వాత సంసారం సాపీగా జరుగుతుండగా గతకొన్ని రోజులనుండి చిన్నా తాగుడు కు బానిస అయినాడు.మంగళవారం నాడు రాత్రి తాగిన మైకంలో గ్రామలోని ఉరబావిలో పడ్డాడు.ఈ విషయం మృతుని అన్న కూతురు స్వప్న బార్య మంజుల తెలిపింది.దింతో అన్నకొడుకు నర్సిములు బావిలోకి దూకి ఎంత వెతికినా దొరకలే దు.మరో గంట తరువాత బావిలో వెతుకగా మృతదేహం లభ్య మైంది.ఈ విష యంపై మృతుని బార్య మంజుల తన భర్త తాగిన మైకంలో బావిలో పడి మృతి చెందినట్లు ఎవ్వరి పైన అనుమానం లేదని దోమ పోలిసు లకు పిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు దోమ పోలిసులు తెలిపారు.

జూనియర్ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

- పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్

శంషాబాద్ ఏప్రిల్12,ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు నాలుగు సంవత్సరాల సర్వీస్ పూర్తియింది.కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే వారిని రెగ్యులరైజ్ చేయాలని రంగారెడ్డి జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాలలో జూనియర్ పంచా యతీ కార్యదర్శుల తరపున సదరు ఎంపిడివోలకు డిఎల్పిఒలకు వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు.ఒకవేళ రెగ్యులర్ చేయని పక్షంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం తరపున పూర్తి మద్దతు ప్రకటిస్తూ వారిని రెగ్యులరైజ్ చేసే వరకు పూర్తి బాధ్యత తీసుకుంటా మని తెలియజేస్తున్నట్లు శ్రీకాంత్ గౌడ్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం నాయకులు శశిధర్ రెడ్డి, లక్ష్మీ నరసింహ,సుజాత,జూనియర్ పంచాయతీ కార్యదర్శులు భాస్కర్, శ్రీకాంత్,సురేందర్,కార్యదర్శులు,పాల్గొన్నారు.

శాటిలైట్ బ్రాంచ్‌ని వ్యాపారంలో ముందంజలో ఉంచాలి

-పట్నం బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీకాంత్ నాయక్

ఎల్ఐసి ఇబ్రహీంపట్నం శాటిలైట్ బ్రాంచ్‌లో పూజలు నిర్వహిస్తున్న బ

కొత్తపల్లిలో కంటి వెలుగు ప్రారంభం

చౌడాపూర్ ఏప్రిల్12,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ నీరజా రెడ్డి ప్రారంభించి ప్రతి ఒక్కరూ కంటి వెలుగు సదుపాయాన్ని ఉపయోగించుకోవాలన్నారు.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ... 18 సంవత్సరాములు పైబడిన వారందరూ ఆధార్ కారునడ తప్పనిసరిగా తీసుకొచ్చి కంటి పరీక్షలు చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు వీరారెడ్డి,బ్రహ్మానంద రెడ్డి,వైద్య సిబ్బంది,బీచ్పల్లి గౌడ్,కళమ్మ,శరభ లింగం,పుష్పలత శకుంతల, కల్పన,పంచాయతీ కార్యదర్శి నరేష్,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

చౌడాపూర్ ఏప్రిల్12,ప్రభాతవార్త :

మండల పరిధిలోని కొత్తపల్లి తండాకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు లోక్యా నాయక్ గుండెపోటుతో మరణించాడు.ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే,జిల్లా డిసిసి అధ్యక్షుడు టి.రామ్మోహన్ రెడ్డి తెలుసుకొని అందుబాటులో లేకపోవడంతో స్థానిక మండల నాయకులచే బాధిత కుటుంబానికి 5వేల రూపాయలను ఆర్థిక సాయం అందించి అండగా ఉంటానని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎ.అశోక్ కుమార్,జరుపల వెంకట్,కొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు అంజు నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూర్యా నాయక్, సంతోష్,గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ఐవీఎఫ్ రాష్ట్ర యూత్ వింగ్ సెక్రెటరీగా సంతోష్ కుమార్

నియామకపత్రాన్ని అందుకుంటున్న రొంపల్లి సంతోష్కుమార్.

తాండూరు, తాండూరు టౌన్ ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

ఐంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీగా తాండూరుకు చెందిన రొంపల్లి సంతోష్ కుమార్‌ను నియమించారు. ఈ మేరకు బుధవారం నాగోల్‌లో జరిగిని యూత్ వింగ్ సమావేశంలో ఐవీఎఫ్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ఐవీఎఫ్ రాష్ట్ర యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీగా రొంపల్లి సంతోష్ కుమార్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. తనను ఐవీఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీగా నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తాకు కృతజ్ఞతలు తెలిపారు. మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ అందరికి అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పబ్బ చంద్రశేఖర్, యూత్ ప్రెసిడెంట్ కట్ట రవికుమార్ గుప్తా, వైస్ ప్రెసిడెంట్ నరేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి జూలకంటి అశోక్, వికారాబాద్ జిల్లా కోశాధికారి ఆగిరు మహేష్ కుమార్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన పెంచుకోవాలి

-డిప్యూటీ డిఎంహెచ్ఓ ధరణి కుమార్

సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న డిప్యూటి డిఎంహెచ్ఓ డా॥ధరణి కుమార్

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

గుండె సంబంధిత సమస్యలు ఏర్పడి ఆపస్మారక స్థితిలోకి వెళ్లిన వారికి సిపిఆర్ ఎలా చేయాలనే అంశంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని అన్నారు.డివిజన్ పరిధిలోని దండుమైలారం,ఎలిమినేడు,ఇబ్రహీంపట్నం,మంచాల,ఆరుట్ల పిహెచ్ సిలల్లోని డాక్టర్లకు, సూపర్వైజర్లకు, సిబ్బందికి, ఏఎన్ఎంలకు,ఆశాలకు బుదవారం సిపిఆర్-ఏఈడిపై ఎలిమినేడు పిహెచ్సి డా॥ప్రియాంక,యాచారం పిహెచ్సి డా॥ రాజ్యలక్ష్మిలు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డిప్యూటి డిఎంహెచ్ఓ డా॥ధరణి కుమార్ మాట్లాడుతూ జంక్ ఫుడ్‌ల నుంచి దూరంగా ఉండి చిరుధాన్యాలతో మంచి రుచికరమైన ఆహార పదార్థాలను అలవాటు చేసుకోవడం ద్వార ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చన్నారు.గుండెపోటు వస్తే వెంటనే సిపిఆర్ ఎలా చేయాలో డెమో చేసి చూపించారు.కార్యక్రమంలో డాక్టర్లు పూనం,నాగయ్య, శ్రావన్‌రెడ్డి,కిరణ్,సరిత,సూపర్వైజర్లు,ఏఎన్ఎంలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం

-మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్

పెద్దేముల్, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:

తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తట్టెపల్లి పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్ హెచ్చరించారు. పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి చౌరాస్తాలో చేపట్టిన రిలే నిరహరదీక్ష బుదవారంతో 7వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ప్రభుకుమార్, యంపిటిసి శంకర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్, నారాయన్‌గౌడ్ మాట్లాడుతూ అన్ని అర్హతలున్న తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయవలసిందేనని తేల్చిచెప్పారు. పెద్దేముల్ మండలానికి వెళ్ళడానికి ఎన్నో వ్యయప్రయాసాలు ఒనర్చవలసి వస్తోందని, అందుకు తట్టెపల్లిని తప్పనిసరిగా మండల కేంద్రంగా చేయాలని డిమాండ్ చేశారు. 11 గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు తీర్మాణాలు చేసిన మండల ఏర్పాటులో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తట్టెపల్లిని మండల కేంద్రంగా వెంటనే ప్రకటించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రిలే నిరహర దీక్ష కోసం మండల సాధన సమితి సభ్యులకు మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్ రూ.50 వేలు విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేశం, జగన్, రతన్, సాబెర్, ఖయ్యుం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్

అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేస్తున్న కెసిఆర్

-రాంపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

-పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎమ్మెల్సీ కసిరెడ్డి,నారాయణ రెడ్డి,ఆచారి,చిత్తరంజన్ దాస్

తలకొండపల్లి ఏప్రిల్ 12,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్నాడని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.బుదవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే జైపాల్ యాదఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి,మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్,అంబేద్కర్ వాది జిలకర శ్రీను,జాతీయ కమిషన్ మాజీ సభ్యులు ఆచారిలు హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు.అంతకుముందు చంద్రన్న గ్రామం నుంచి కలాకారులు డప్పు వాయిదాలతో పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ అతిథులను ఆహ్వానించారు.అనంతరం జరిగిన కాకి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కెసిఆర్ అంబేద్కర్ కలలు నేరవేర్చేందుకు ప్రపంచంలో ఎవరు ప్రశపెట్టని విధంగా అన్నగారిన వర్గాల అభివృద్ధి చెందేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు.దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పేరుతో పది లక్షల రూపాయల ఇక సాయం చేసి వారి అభివృ ద్ధికి కృషి చేస్తున్నారన్నారు.కెసిఆర్ పాలనలో అన్నగారిన వర్గాల కోసం విద్యను ప్రవేశపెట్టేందుకు రాష్ట్రంలో 1090 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశానన్నాడు. దీంతో రాష్ట్రంలోని 3000ప్రైవేట్ పాఠశాలలు మూత పడినప్పటికి ప్రభుత్వం కృత నిచ్చేందుకు పేద ప్రజల మేలు కోసం గురుకుల పాఠశాలలో స్థాపించామన్నారు. రాష్ట్రంలో ఎన్నో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే ఆదర్శవంతమైన పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు.అనంతరం



బిసి మాజీ కమిషన్ సభ్యులు ఆచారి మాట్లాడుతూ...అంబేద్కర్ జీవించిన రోజులో అనేక కష్టాలను అనుభవించి ఉన్నత చదువులు చదివాడన్నారు.ప్రస్తుతం ప్రతి ఒక్కరూ విద్యపై దృష్టి పెట్టి అందరూ చదువుకునేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ అంబేద్కర్ లిస్టు జిలకర శ్రీను,బిసి కమిషన్ జాతీయ మాజీ సభ్యులు టి.ఆచారి,జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,ఫౌండేషన్ నాయకులు వరప్రసాద్ రెడ్డి,అర్జున్ రెడ్డి,గుజ్జుల మహేష్,ప్రభాకర్ రెడ్డి,సర్పంచ్‌లు శ్యాంసుందర్ రెడ్డి,లలిత జ్యోతయ్య,ధరణి శివ శంకర్ రెడ్డి,కిష్టమ్మ,కుమార్,ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు జోగు రమేష్, మాజీ ఎంపిపి లక్ష్మీదేవి,రఘురాములు,మాజీ సర్పంచ్ శ్రీనివాస చారి,ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,కాకి వినోద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి మీ బిడ్డగా ఆశీర్వదించండి

-తాండూరు ప్రాంత రూపురేఖలు మారుస్తా
-ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

పెద్దేముల్‌లో అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యే

పెద్దేముల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

తనను ఎమ్మెల్యేగా చేసినందుకు అభివృద్ధి ఎందో చేసి చూపించానని, మరోసారి మీ బిడ్డగా ఆశీర్వదించి అవకాశం ఇస్తే తాండూరు ప్రాంత రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. పల్లెపల్లెకు పైలెట్ లో భాగంగా బుదవారం మండలంలోని కందనెల్లి, గాజీపూర్, బండపల్లి, బుద్దారం, పెద్దేముల్ తాండా, పెద్దేముల్, తింసాన్‌పల్లి, గోపాల్‌పూర్, నాగులపల్లి, నర్సాపూర్, రుద్రారం, జనగాం, మారెపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు అభివృద్ధిని మరిచి దొంగల్లా వచ్చి దొంగల్లా పారిపోయారని ఎద్దేవా చేశారు. ప్రతి గ్రామంలో దాదాపు 70 నుంచి 80 శాతము వరకు అభివృద్ధి పనులు జరిగాయని, మిగిలిన వాటిని కూడా అభివృద్ధి చేసి సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతామని అన్నారు. యువతకు, రైతులకు, మహిళలకు బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని గుర్తుచేశారు. సిఎం కేసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పలువురు బిఆర్ఎస్‌పార్టీ పట్ల ఆకర్శితులవుతున్నారని అన్నారు. తాండూరు ప్రాంతాన్ని జిల్లాలోనే ఆదర్శప్రాంతంగా తీర్చిదిద్దేందుకు తన శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. బుద్దారంలో ఆయా పార్టీలకు చెందిన యువకులు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో యంపిటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారీ, యంపిపి అనురాధరమేష్, వైస్ యంపిపి మధులత శ్రీనివాస్,మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, పెద్దేముల్ ఎస్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, యంపిటీసీల ఫోరం అధ్యక్షులు ధన్‌సింగ్,యంపిటిసి అంబరయ్య,సర్పంచ్‌లు రమేష్,వీరప్ప,ద్యావరి విజయమ్మ, రాములు, మట్ట బాగ్యలక్ష్మి నాయకులు రుక్మాపూర్ రమేష్, జితేందర్‌రెడ్డి,నరేష్‌రెడ్డి, శిబ్బి,డివై ప్రసాద్, సి.రంగయ్య,పి.శ్రీనివాస్‌రెడ్డి, మట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వీర్లపల్లి శంకర్ ప్రవర్తనతో విసిగిపోయాం

- కాంగ్రెస్ పార్టీ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు ఆశన్నగౌడ్
- కాంగ్రెస్ పార్టీని వీడిన మండల అధ్యక్షుడు రెండు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆశన్నగౌడ్

షాద్‌నగర్, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త) :

షాద్‌నగర్ నియోకవర్గంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అనుసరిస్తున్న విధానాలతో పార్టీలో చాలా మంది నాయకులం, కార్యకర్తలం విసిగిపోయామని, అందుకే పార్టీని వీడాల్సి వస్తుందని ఫరూఖ్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆశన్నగౌడ్ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంరక్‌పై సంచలన వ్యాఖ్యాలు చేశారు. బుధవారం మండల పరిధిలోని రాయికల్ సమీపంలోని హోటల్ 44లో ఆశన్నగౌడ్ ఎల్లంపల్లి సర్పంచి కిష్టయ్య, దేవునిపల్లి సర్పంచి రాఘవేందర్‌గౌడ్, దేవునిపల్లి ఉప సర్పంచి తదితరులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆశన్నగౌడ్ మీడియాతో మాట్లాడుతూ... చాలా కాలంగా కాంగ్రెస్ కోసం పనిచేశామని, గతంలో ఉన్న ఎమ్మెల్యేలతో కలిసి పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు చేశామని అన్నారు. అనంతరం వీర్లపల్లి శంకర్ వచ్చాక కూడా ఆయనతో కలిసి ఇప్పటి వరకు పనిచేశాము కాని ఇక మీదట చేయలేమనే ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. వీర్లపల్లి శంకర్ ప్రవర్తన వల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, ఆయన ఒంటెద్దు పోకడ వల్ల పార్టీలో ఇమడలేకపోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో చాలా మంది నాయకులు, కార్యకర్తలు ఇలానే మదన పడుతున్నారని, ఎవరీని కదిలించినా ఇదే చెపుతున్నారన్నారు. త్వరలోనే మండలంలోని ఎల్లంపల్లి, దేవునిపల్లి, మీగతా గ్రామాలల్లో పలువురు నాయకులతో కలిసి సుమారు 500 మందికి తగ్గకుండా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నామని ఆయన విలేకరులకు వివరించారు. తమ రాజీనామాలను రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డికి పంపిస్తామని, కాంగ్రెస్ పార్టీ ఎంతో మంచి భవిష్యత్తును ఇచ్చినప్పటికీ వీర్లపల్లి శంకర్ దానిని వీర్లపల్లి శంకర్ దానిని నిలబెట్టుకోలేకపోయారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో మరింత మంది నాయకులు, కార్యకర్తలు పార్టీని వీడిపోవడం ఖాయమని ఆయన తెలిపారు. అదే విధంగా సర్పంచి చేగూరి రాఘవేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. తమ గ్రామాల అభివృద్ధి కోసమే తాము కాంగ్రెస్ పార్టీని వీడుతన్నామని, ఇంత కాలం పనిచేసిన కాంగ్రెస్ పార్టీని వీడటం చాలా బాధగా ఉందని అన్నారు. తమను నమ్మి ఓట్లు వేసిన ప్రజల కోసం, అభివృద్ధి కోసం ఈ త్యాగం చేయడం తప్పడం లేదని వారు ఆవేదనతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపల్లి, దేవునిపల్లి, రాయికల్ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సహస్ర ఘటా నిషేచన కుంబాభిషేక క్రతువు మహోత్సవం

-మూడు రోజులుగా పూజలందుకుంటున్న సురంగల్ కట్టమైమ్మ

మొయినాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :

మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో గత 48 రోజులు క్రీతం దేవాలయ నిర్మాణం పూర్తి చేసుకోని విగ్రహ ప్రతిష్టాపన కార్యాక్రమం జరిగింది, విగ్రహప్రతిష్టాపన నలభై ఎనిమిది రోజులు పూర్తయిన సందర్భంగా గ్రామంలోని దేవాలయ కమిటి, మరియు గ్రామ పెద్దలు, పంచాయితి సభ్యులు, గ్రామస్థులంతా కలిసి కట్టమైసమ్మకు సహాస్ర ఘటానిషేచన మహాభికుంబాభిషేక క్రతువు మహోత్సవము ఘనంగా నిర్వహించారు, గత మూడు రోజుల నుండి అమ్మవారికి నిత్యం యజ్ఞ, యాగాలతో నిత్యం పూజలందుకుంది, నిత్యం గ్రామస్థులు, మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు, అమ్మవారి పూజా కార్యాక్రమానికి వచ్చిన భక్తులకు నిత్యం అన్నధానం కార్యాక్రమం నిర్వహించారు, భక్తుల రద్దితో కన్నుల పండుగను తలపించింది, మూడురోజులు గ్రామస్థులు భక్తిశ్రద్దలతో అమ్మవారిని దర్శించుకున్నారు, 14 మంది వేదపండితుల బృదంతో, వేదమంత్రాలతో కట్టమైసమ్మ దేవాలయం పరిసర ప్రాంతం మారుమోగింది, గుడి గోపూరానికి కళభిషేకం నిర్వహించారు, నిత్యపూజల కార్యాక్రమంలో గ్రామస్థులు, వివిధప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు, ఈ కార్యాక్రమంలో ఆదాయపన్ను శాఖ మాజి అధికారి రాములు, సూదిన జైపాల్‌రెడ్డి, మాజి సర్పంచ్ రామచెంద్రయ్య, మాజి ఎంపీటిసి ఈగ రమాదేవి రాజు, నాయకులు నర్సింహారెడ్డి, మల్లేష్, గౌడ్, మాజి సర్పంచ్ లావణ్య భాస్కరచారి, వెంకట్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, నిర్దుల మహేందర్ రెడ్డి, గడ్డం మహేందర్ రెడ్డి, గుమ్మాల సీతారాం రెడ్డి, మాజి సర్పంచ్ బద్రప్ప లావణ్య, శ్రీనివాస్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, వార్డు మెంబర్లు సుప్రియ, జయప్రభ, మాధవి, ఇంద్రమ్మ, భాస్కర్, విగ్రమ్‌రెడ్డి, నారాయణరెడ్డి, యాదగిరి యాదవ్, ఎల్గని అశోక్ గౌడ్, మాధవ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, కమ్మరి యాదగిరి చారి, బోర్ర సందీప్, బాల్‌రాజ్ గ్రామ పెద్దలు తధితరులు పాల్గోన్నారు.

అన్యాక్రాంతమవుతున్న అసైన్‌మెంట్ భూములను పేదలకు పంచాలి

: ఎంపిటిసి నాగమణి విఠలయ్య

పూడూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త : అన్యాక్రాంతమవుతున్న అసైన్‌మెంట్ భూములను స్వాదీనం చేసుకొని పేద ప్రజలకు పంపిణీ చేయాలని ఎంపిటిసి బండల నాగమణి విఠలయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు స్థానిక తాహశీల్దారుకు పిర్యాదు చేసినట్లు బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి గ్రామానికి చెందిన 79,212 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూములలో కొందరు ప్రైవేటు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండ తారు,మట్టి రోడ్లను నిర్మంచి ఆ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని ఆరోపించారు.అక్కడక్కడ అసైన్‌మెంట్ ల్యాండ్ ఆక్రమణకు గురైనట్లు వివరించారు.ఎకడినుండో వచ్చి ఇక్కడ భూములు కొనుగోలు చేసిన వ్యక్తులకు కొందరు దళారీలు తోడవ్వడంతో ఆ పొలాల్లోకి వెళ్లేందుకు ఎక్కడ పడితే అక్కడ ప్రభుత్వ భూములగుండా రోడ్లు వేయడం ఎంతవరకు సంమంజసమని నిలదీశారు.ఈ రోడ్లు నిర్మించడం వల్ల గ్రామ పంచాయతీకిగాని,ప్రభుత్వానికి గాని ఎలాంటి ఉపయోగం లేదని వివరించారు.ఇటి భూమిని ప్రభుత్వం సర్వేచేయించి,స్వాదీన పరుచుకొని భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని ఆయన కోరారు.

మే 1 నుండి 12 వరకు స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

స్పోర్ట్స్ అథారిటి ఆఫ్ తెలంగాణ వారి ద్వారా స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ మే 1వ తేది నుండి మే 13 వరకు జిల్లాలో పది కేంద్రాల్లో వివిధ క్రీడాంశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు,కోచ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించబడునని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉచితగాను,పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేకమైన రుసుముంతో శిక్షణ నిర్వహించబడును,ఈ శిక్షణా కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి 9వరకు మురియు సాయంత్రం 4గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించవలసి ఉంటుంది.14 సంవత్సరాలలోపు బాల బాలికలు, ఈ శిక్షణలో పాల్గొనుటకు అర్హులు,ప్రభుత్వ విధి విధానాలకి అనుగుణంగా వేసవి శిక్షణ శిబిరం నిర్వహించినటువంటి శిక్షకులకు రూ.4వేల గౌరవ వేతనం ఇవ్వబడుతుంది.ఈ శిక్షణ కేంద్రాలను నిర్వహింపదలచిన ఆసక్తి, అనుభవము కలిగిన శిక్షకులు,వ్యాయామ ఉపాధ్యాయులు మరియు క్రీడా సంఘాలకు చెందినటువంటి వారు ఈనెల 20లోగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారికి వారి యొక్కు పూర్తి వివరాములు, ధ్రువప త్రములు,శిక్షణ ఇచ్చే క్రీడాంశము,స్థలం,శిక్షణ ఇవ్వబోయే పిల్లల సంఖ్య, వివరాములతో దరఖాస్తూ చేసుకోగలరని తెలిపారు.సంప్రదించాల్సిన చిరునామా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి,రూమ్ నెంబర్ 15,సెకండ్ ఫ్లోర్, కలెక్టరేట్ వికారాబాద్ ఫోన్ నెం 9676638201

ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

వికారాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం పక్కన గల ఈవీఎం గోడౌన్‌ను జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ పు తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులు పరిశీలించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంట వికారాబాద్ తహసీల్దార్ వహీదా ఖాతూన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు రవీందర్ దత్తు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

శంషాబాద్ ముదిరాజ్ సంఘం భవన్ నిర్మాణానికి 50లక్షలు మంజూరు

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

శంషాబాద్ ఏప్రిల్12,ప్రభాతవార్త :

శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు సిద్ధాంతి బస్తీలో నిర్మిస్తున్న ముదిరాజ్ భవనానికి 50లక్షల రూపాయలు మంజూరు ఇస్తున్నట్లు రాజేందర్ నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రకటించారు.ప్రకాష్ గౌడ్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ స్థానిక కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు భైరమోని మల్లేష్ ముదిరాజ్ ఆయనను సన్మానించారు.సిద్ధాంతి బస్తి వద్ద నిర్మాణంలో ఉన్న ముదిరాజ్ సంఘం అనేక సంవత్సరాల నుండి అసంపూర్తిగా ఉండడంతో దానిని పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరుతూ వస్తున్నారు.ఈ నేపథ్యంలో ముదిరాజ్ భవన నిర్మాణానికి 50లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడంతో స్థానికంగా హర్షాతీరేకాలు వ్యక్తం అవుతున్నాయి.మున్సిపల్ చైర్పర్సన్ కొలను సుష్మమహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్,నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,స్థానిక కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్,జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు భైరమోని మల్లేష్ ముదిరాజ్,శంషాబాద్ మండల శాఖ అధ్యక్షుడు మెరుగు సురేష్ ముదిరాజ్,సంఘం నాయకులు బొబ్బిలి కృష్ణయ్య,జేఆర్ శంకర్,వీరమల్ల హనుమంతు,బండి రమేష్ ముదిరాజ్,యాదగిరి,బొబ్బిలి శ్రీనివాస్,సిద్దులు,బండి సురేష్,మెరుగు రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

బలగం నటీనటులకు సన్మానం

శంషాబాద్ ఏప్రిల్12,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రజలను కంటతడి పెట్టిస్తున్న బలగం సినిమా నటీనటులను శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాల్ గూడ గ్రామంలో ఘనంగా సన్మానించారు.మున్సిపల్ కౌన్సిలర్ పగడాల లక్ష్మీ శ్